# కల్కి

**జయంపు కృష్ణ**

"బ్రతుకు బుగ్గి చేసిన సారా" కథల పోటీలో ఈ వారం ఎన్నికయిన కథ



**కటకటాల వెనుక గంభీరంగా నిలబడివుంది కల్కి. తెల్లని తెలుపుతో చలనంలేని పిండి బొమ్మలా వుంది. ఆమె హంతకురాలు అంటే ఎవరూ నమ్మరు. కానీ ఆమె హత్య చేసింది. ఎవరినో కాదు- ఆమె భర్తనే.**

సత్తు టిఫిన్ బాక్సులో అన్నం, పచ్చడి తీసుకుని తల్లి దగ్గరికొచ్చింది. ఆమె కూతురు పుల్లి. జైలు కమ్ములు పట్టుకుని నిబ్బరంగా అలాగే నిలబడివుంది కల్కి.

"అమ్మా!" నెమ్మదిగా పిలిచింది పుల్లి.

మెల్లగా కల్కి చూపులను బిడ్డవైపుకు తిప్పింది. గుండెల్లోంచి పొంగిపొరలబోయిన కన్నీటి ధారలను అక్కడే అణగదొక్కింది.

"ఏమ్మా?" అని మాత్రం అంది. ఏ మాత్రం తొట్రుబాటు లేకుండా.

"కూడు తెచ్చినా. అవ్వ వండింది. తినమ్మా!"

"నువ్వు తిన్నావా?"

"ఆ... అవ్వ పెట్టింది."

కల్కి బిడ్డ శిరస్సు నిమిరింది ప్రేమగా. ఆ స్పర్శలో అమృతధారలు... అవాజ్య అనురాగం...

"ఇట్టాంటి తల్లి తన తండ్రిని అట్టా ఎట్టా చంపింది?"- పుల్లి అలాగే అమ్మ వంక చూడసాగింది అమాయకంగా

* * *

'తప్పాసి' వట్టి తిరుగుబోతు. తాగుబోతు. తల్లీదండ్రీ చిన్నప్పుడే చనిపోవడంతో జులాయిగా తయారయ్యాడు. మేనమామ వద్ద పెరిగిన తప్పాసికి అన్నీ అతడి అలవాట్లే వచ్చాయి. 'నల్లగా-బండరాతిలా' వుండే తప్పాసి బండెడు కష్టం చేసేవాడు. అయినా అతనికి పిల్లను ఇచ్చేందుకు ఎవ్వరూ ముందుకు రాలేదు. బండోడని.

అదే ఊరిలో మరో పేద కుటుంబంలో పుట్టిన పుత్తడిబొమ్మ కల్కి. ఓసారి ఇతర కూలీలతో కలిసి మోకాళ్ళదాకా చీర ఎగ్గొట్టి మడిలో నాట్లు వేస్తున్న కల్కిని చూసిన తప్పాసి యిక ఆమెను మరిచిపోలేక పోయాడు. తీర్చి దిద్దినట్టుండే ఆమె శరీరసౌష్టవం, చేపల్లా ఎగిరిపడే పెద్ద పెద్ద కళ్ళు తెల్లటి శరీరచ్ఛాయ- అచ్చం నల్లటి బురదలో దిగబడ్డ వెండి అమ్మోరు విగ్రహంలా మెరిసిపోతున్నట్టు కనిపించింది. అందుకే కల్కి తండ్రికి రోజూ కల్లు పోయిస్తూ, బాగా మచ్చిక చేసుకున్నాడు తప్పాసి. తేరగా వచ్చిన కల్లును ఊరకే తాగి తాగి, అనారోగ్యంతో మంచాన పడ్డాడు కల్కి తండ్రి. అప్పటికే తల్లిని పోగొట్టుకున్న కల్కి ఇష్టం లేకపోయినా తప్పాసినే మనువాడవలసి వచ్చింది.

'కాకి ముక్కుకు దొండ పండు' అంటూ అందరూ గోల చేశారు. గేలి చేశారు. అన్నీ భరించి, ఎలాగయినా తన భర్తను మార్చుకోవాలని కలలు కన్నది కల్కి. అయినా అతను మారలేదు. కల్కిని బాగా చూసుకునేవాడు. కానీ దినదినానికి తాగుడు మైకంతో మరింత దిగజారిపోయాడు. అందులో చీప్ లిక్కర్ జోరు మరింత ఎక్కువయింది.

వారికి బిడ్డలు పుట్టినా బతికేవారు కాదు. పురిట్లోనే పోయేవారు. చివరికి పుట్టిన ఓ ఆడపిల్లని పుల్లి విస్తర్లల్లో పొల్లించి. ఒక

ముక్కుకు ఓ చెవికి రాగి పోగులు కుట్టించి, 'పుల్లి' అని పేరు పెట్టుకున్నారు. ఆ పిల్ల బతికింది. బంగారు బొమ్మలా, మెరుపుతీగలా పుట్టిన ఆ బిడ్డను అపురూపంగా పెంచుకున్నారు.

❋ ❋ ❋

ఆరోజు– మరీ పొద్దు పోయింది. తాగి తూలుతూ వచ్చాడు తప్పాసి. అలాగే నిట్టాడికి ఆనుకుని నిలబడ్డాడు.

"కూడెట్టు" అన్నాడు తడబడుతూ. చాలా కోపంగా వుంది కల్కి.

"సుబ్బి చెయ్యి ఎందుకు పట్టుకున్నావు?" అడిగింది ఉక్రోషంగా.

"ఏ సుబ్బి?"

"చెయ్యి పట్టుకున్నప్పుడు తెలవలా? సుబ్బినాదే నీ చినబ్బ, ఆడి కూతురు. నువ్వు చేసిన పనికి వాళ్ళంతా నన్ను ఎంత నీచంగా మాట్లాడారో, నెనెంతగా కుమిలిపొయ్యానో నీకు తెలవదు". ముక్కు చీదుకుంది.

"ఓస్...అదా...!" అంటూ పొరలు పొరలుగా నవ్వేశాడు.

"ఓస్... అదా కాదు. అసలు సుబ్బి నీకేమౌద్ది?"

"ఏమౌద్ది?" దీర్ఘం తీశాడు.

"తెలీదా? నీకు చెల్లెలి వరసవుద్ది. అలాంటిది?"

"ఓస్...నీపాసుగాలా... అదంతా నాకు తెలవదు. తాగినోడు, తప్పినోడు – ఒక్కటే. నీకు తెలవదా?" అంటూ నిట్టాడికి కూలబడి– నిద్రలోకి జారిపోయాడు.

పుల్లి పక్కన చాపమీద పడుకుని, కుమిలి కుమిలి ఏడవసాగింది కల్కి.

❋ ❋ ❋

సాయంకాలం–

తోటలోకి వెళ్ళొచ్చిన కల్కి – కాళ్ళు చేతులూ కడుక్కుని. పుల్లికి జడెయ్యసాగింది.

ఆ సమయంలో– తప్పతాగి వచ్చాడు కొండడు. "కల్కి! తప్పాసి లేడా?" అంటూ గారపళ్ళు యికిలించాడు. కల్కి వంక అదోలా చూశాడు.

ఒళ్ళు మండిపోయింది కల్కికి – వాడి వాలకం చూసి. పవిట నిండా కప్పుకుని, అటువైపు తిరిగి, సర్దుకు కూర్చుని "లేదు" అంది ఏవగింపుగా.

"యాడకు పోయాడు" అంటూ కల్కిని మరింత రోతగా చూస్తూ,

"అబ్బ! నీ కెవరు పెట్టారోగాని ఆ పేరు – కలికి – కలకటేరు చుక్కలావుంటావు. దుబ్బుల్లో దుక్కలా వుంటావు. హీ...హీ...హీ" మరింత దగ్గరకు రాబోయాడు. చీప్ లిక్కర్ గబ్బు.

ఉడికిపోయింది కల్కి. చురుక్కున తిరిగి చూసింది. కళ్ళల్లో నిప్పులు కురిపించింది. "నువ్వు నోర్మూసుకుని యిక్కణ్ణించి పోతావా పోవా?" అంటూ శివమెత్తినదానిలా పైకి లేచింది. దెబ్బతో బెదిరిపోయి, కొరకొర చూస్తూ పారిపొయ్యాడు కొండడు. కాండ్రించి తుపుక్కున ఎంగిలి వూసింది కల్కి వీధిలోకి.

❋ ❋ ❋

అర్ధరాత్రి–

వర్షం మొదలయ్యింది. భర్తకోసం ఎదురుచూస్తూ – చాపమీద కూర్చుని వుంది కల్కి. పక్కన నిద్రపోతూ వుంది పుల్లి.

అప్పుడొచ్చారు – జంటగా – తప్పాసి, కొండడు.

పీకలదాకా తాగి, తందనాలాడుతూ. వీధి కుక్కలు వాళ్ళను చూసి, అదే పనిగా అరుస్తూ వున్నాయి. ఇద్దరూ పూర్తిగా తడిసిపోయి వున్నారు. కల్కి లేచి, భర్తకు తువ్వాలు అందించింది.

తప్పాసి కోపంగా దాన్ని నేలకేసి కొట్టి, "ఏందిమే! కొండడొస్తే ఎక్కసిక్కాలు పడ్డావంట? ఎగాదిగా మాట్లాడావంట? మరి యాద లేకుండా ఎదిరించావంట? ఏంది నీ యవ్వారం?? ఎవడనుకున్నావు వాడు? ఆ..." అంటూ హుంకరించాడు.

"వాడితో నాకేంది యవారం? వాడి మాటలు, వాడి చూపులు నాకేం నచ్చులా?" అంది కల్కి నిక్కచ్చిగా.

"కానీ వాడికి నువ్వు నచ్చావే. వాడు నాకు చాలా డబ్బులు అప్పిచ్చాడు. అందుకే వాడు నాకూ నచ్చాడు. ఈ రోజు నా మందు కర్సంతా వాడిదే. తెల్సా నీకు?" అన్నాడు చెయ్యి పైకెత్తి పైపైకి వస్తూ.


"ఏంది? ఏందయ్యా నువ్వనేదా? నాకేం అర్థం కాలా? కట్టుకున్నదాన్ని ఉరేసి చంపిన ఆ కసాయోడికేంది నేను మర్యాదిచ్చేది? వాడి సంగతి నీకు తెలవదులే. నువ్వూరుకో–" అంది కల్కి ఆగ్రహంగా.

చెళ్ళున కల్కి చెంప పగిలేటట్టు కొట్టాడు తప్పాసి. "వాడంటే నాకు పాణం. వాణ్ణి ఒక్క మాటన్నా వప్పుకోను. వాడికోసం ఏమైనా చేస్తా. వాడడిగితే ఏమయినా యిస్తా" అన్నాడు ఆవేశంగా ఊగిపోతూ.

"నువ్వేమయినా యిచ్చుకో – మధ్యలో నాకేందీ?"

"ఉందే. చాలా వుంది. ఈ రోజు రాత్రి వాడిక్కడే పడుకుంటాడు. నీ పక్కలో పడుకుంటాడు. వాడికి నువ్వు కావాలంట". అదిరిపోయింది కల్కి.

"ఏంది? ఏందయ్యా నువ్వనేదీ?? ఏందో తెలిసే అంటుండావా? వాడికీ, నీకూ ఏందో నాకనవసరం. నాకూ, వాడికీ ఏందీ?? వళ్ళు తెలిసే అంటుండా ఆ మాట? నేను నీ పెళ్ళాన్ని".



"అది నాకు తెలవదా? నేను నీ మెళ్ళో తాళి కట్టా. నువ్వు నా పెళ్ళానివి. అందుకే నువ్వు నేను చెప్పినట్టు యినాల. ఈ రాత్రి వాడి పక్కలో నువ్వు పడుకోవాల." అంటూ కొండడి జబ్బ పట్టుకుని లాగి, "పోరా! అది నా పెళ్ళాం కాదు. ఈ రాత్తిరి నీ పెళ్ళాం. నేను యిచ్చిన మాట తప్పేటోణ్ణి కాదు. సత్తిఅరిచ్చెంద్రుణ్ణి." అని భార్య పైకి తోసి బయటకు వెళ్ళాడు తప్పాసి.

కొండడు విషపు నవ్వు నవ్వుతూ, కల్కి అందాన్ని కసిదీరా చూశాడు. వర్షపు జోరు ఎక్కువయింది.

"చెప్పా. నా పేరు కొండడు. తేలుకొండిని. రాయే!" అంటూ కల్కి రవిక మీద చెయ్యివేసి, కిందికి లాగి చించాడు.

కల్కి అప్రమత్తమయింది ఈ పరాభవానికి. గోడ మూలగా ఆనించి వున్న గొడ్డలిని అందుకుంది. వడుపుగా పైకెత్తింది. ఆడపులిలా గర్జించింది.

"బయటకు పోరా, అమ్మా అబ్బకు పుట్టిన నా కొడకా! ఇంకో క్షణం యిక్కడున్నావంటే నరికిపారేస్తా!" అంటూ ముందుకొచ్చింది. భయంతో పారిపోయాడు కొండడు.

రాత్రంతా వర్షమే.

* * *

తెల్లారింది.

ఇంట్లో గొడ్డలి కనిపించలేదు. ఏమయిందా అని ఆలోచిస్తోంది కల్కి. అప్పుడొచ్చాడు తప్పాసి. చేతిలో గొడ్డలితో- మొగుడు చెప్పినట్టు పెళ్ళాం ఇనుకోవాలే. లేకపోతే ఏమౌతుందో పోయి చూసుకో! మన తోటలోని అరెకరా అరటిచెట్లను పిల్లగెలలతో పాటు నిలవునా నరికి పారేశా. పోయే నీ యమ్మ" అంటూ గొడ్డలిని ఆ పక్కన పడేశాడు ఆవేశంగా.

"ఎంత పని చేశావయ్యా! చేతికి అందొచ్చే పంటను అలా నాశనం చేసుకుంటారా? లేకలేక బతికిన ఒక్క బిడ్డ మనకు. పుల్లి గొప్పింట్లో పుట్టాల్సిన అందాల బొమ్మ. అది పెద్ద మనిషయ్యింది. దానికి పెళ్ళి చెయ్యాల. దాని బాగోగుల్ని చూడాల. యియన్నీ పట్టవా నీకు? ఎంత తాగితే మాత్రం నువ్వు మనిషివి కాదా? పుల్లి మన బిడ్డకాదా? నేను నీ పెళ్ళాన్ని కాదా? నన్ను ఆ ఎదవ పక్కలో పడుకోమంటావా? దీని కంతా అసలు కారణం ఆ మహమ్మారి తాగుడు. నా మాట యినుకోవా?? ఇకనైనా నువ్వు యీ పాడు తాగుడు మానుకోవా?? ఇప్పటికన్నా పెళ్ళాన్ని బిడ్డని, సంసారాన్ని పట్టించుకోవా??" అంటూ కల్కి భోరున ఏడుస్తూ, భర్త పాదాల మీద పడి ప్రాధేయపడుతూ అర్థించింది.

అవన్నీ విననట్టు - ఏమీ పట్టనట్టు-

"ఇప్పుడు నేను తాగాల. డబ్బుల్లేవు. కావాల. ఉండాయా?" భార్యను గదమాయించాడు.

"నీకు తెలవకుండా నాకాడ పైసలెక్కడుండాయి" అంది వెక్కిళ్ళ మధ్య.

భార్య మెళ్ళో తాళిని చటుక్కున తెంచుకుని, బయటకు ఉరికి వర్షంలో కలిసిపోయాడు తప్పాసి.

స్థాణువయ్యింది కల్కి.

* * *

అర్ధరాత్రయింది.

వర్షం ఆగలేదు. మరింత ఉధృతమయింది. కూతురికి అన్నం పెట్టి, చాప మీద నిద్ర పుచ్చింది కల్కి. ఆ పక్కన గుంజ నానుకుని, భర్త కోసం కాచుక్కూర్చుంది మెళ్ళో కట్టుకున్న పసుపును తాకుతూ శోకదేవతలా.

విపరీతంగా తాగొచ్చాడు తప్పాసి. అన్నం పెట్టింది భర్తకు. గమ్మున తిన్నాడు. పక్కనే వున్న మంచంపై పడుకుని, వెంటనే నిద్ర పొయ్యాడు. వండిన అన్నం చాలక ఆకలి కాక అలాగే బిడ్డ పక్కన చాప మీద పడుకున్న కల్కి ఆలోచిస్తూ ఎప్పుడో నిద్రలోకి జారుకుంది.

వర్షం ఎక్కువయింది. ఉరుములు, మెరుపులతో వాతావరణం వికృతరూపం దాల్చింది.

ఒకవేళలో -

తన పక్కనున్న పుల్లి మూలుగు ఎక్కడో వినవచ్చింది కల్కికి. పక్కకు తిరిగి చూసింది. ఉలిక్కిపడింది.

భర్త మంచం దిగి వున్నాడు. మొలమీద

**(తరువాయి 63వ పేజీలో చూడండి)**

# హైడ్రోజన్ కార్లు! వచ్చేస్తున్నాయ్!




**వీ**టిని ఇంధనరహిత, సాంకేతిక వాహనాలని (ఫ్యుయల్ లెస్ టెక్నాలజీ వెహికల్స్) కూడా అంటారు. ఈ మధ్యనే మన దేశాధ్యక్షుడు అబ్దుల్ కలామ్‌గారు ఒక ప్రొటోటైపు కారుని ఆవిష్కరించడంతో మనదేశంలో ఈ కార్ల తయారీకి నాంది పలికినట్లు చెప్పవచ్చు. ఇందులో విశేషమేమంటే మన దేశంలో ఉన్న ఏ పెద్ద కారు కంపెనీ చెయ్యని పని బెంగుళూరులో నున్న రేవా ఎలక్ట్రిక్ కార్ కంపెనీ అనే చిన్న సంస్థ ముందంజవేసి ఈ ప్రోటోటైప్ కారుని తయారుచెయ్యటమే. అంతర్జాతీయంగా బెంజ్, టోయోటా, యమహా, జనరల్ మోటార్స్ లాంటి పెద్ద కంపెనీలు ఈ టెక్నాలజీ పెంపుదల తలపెట్టాయి. ఈ కార్ల తయారీ పూర్తి అయి ఉపయోగానికి కార్లు సిద్ధమవటానికి 2010 నాటికి సాధ్యం కాకపోయినా ఇ.సి. టెక్నాలజీ విశిష్టత వలన వీటి తయారీలో ఈ కంపెనీలు నిమగ్నమై ఉన్నాయి.


హైప్రెషర్ సిలిండర్‌లలోనున్న హైడ్రొజన్‌గాస్‌ని వాతావరణంలోనున్న ఆక్సిజన్‌తో కలిపి ఎలక్ట్రో కెమికల్ రియాక్షన్ ద్వారా కారుని నడపటానికి కావలసిన విద్యుత్‌శక్తిని తయారుచేస్తుంది. ఈ టెక్నాలజీ మామూలు కార్లలోలాగా పెట్రోల్‌గాస్ బదులు కారు ఎగ్జాస్ట్ నుండి నీటి ఆవిరి బయటకి వస్తుంది. అందువలన వీటికి వాతావరణ అనుకూలత చాలా ఎక్కువ. పైగా హైడ్రొజన్ పుష్కలంగా దొరికే పదార్థం. దీని ఇంజన్‌లు మామూలు కార్ల ఇంజన్‌లకన్నా 50 శాతం ఎక్కువ సమర్థత కలిగి ఉంటాయి. ఈ టెక్నాలజీలో ఉన్న అనేక సవాళ్లని ఎదుర్కొని విజయవంతంగా కార్లు తయారుచేసి మనకి అందించటానికి ఇంకా చాలా కాలం పడుతుంది. కానీ ఇ.సి. టెక్నాలజీని ఎంచుకొని ధైర్యంతో ముందుకి సాగిపోతున్న రేవా కంపెనీ వారికి మనం శుభాకాంక్షలు తెలియచేయవలసిన అవసరం ఎంతయినా ఉంది మరి!

**- వి.కె. మోహన్**

సువిదితం. మనం శాంతికాముకలమని, మనకు సైనికబలాలతో అవసరం లేదని నెహ్రూగారు సైన్యాలను నిర్వీర్యం చేసి, చావు దెబ్బ తినిపించారు. ఇక అటల్‌జీ కాలంలో పార్లమెంట్ భవనంపై పాకిస్తాన్ ప్రేరేపితులైన ముస్లిం ఉగ్రవాదులు దాడిచేసిన తర్వాత మన సైనిక బలాలను పాకిస్తాన్ సరిహద్దులపై మోహరించారు. ఈ సందర్భంగా ఆనాటి సైనిక ప్రధానాధికారైన జనరల్ పద్మనాభన్ గారు అటల్‌జీని ఒక వివరణ అడిగారు. ఈ మోహరింపు తర్వాత సైనిక బలాలు పాకిస్తాన్‌లోని ఏయే లక్ష్యాలను ఆక్రమించాలి అని అడిగారు. దీనికి వాజ్‌పాయి గారి జవాబు తర్వాత మీకు తెలియజేస్తాం అని.

అంటే, ఒక తీరూ, తెన్నూ లేకుండా గుడ్డెద్దు చేలో పడ్డ రీతిలో మన సైనిక బలాలను సంవత్సరం పాటు సరిహద్దులలో మోహరించి, తర్వాత తేలుకుట్టిన దొంగలాగా ఉపసంహరించారు వాజ్‌పేయిగారు.

జాతీయ లక్ష్యాలు ఏమిటో తెలియని దేశ రాజకీయ నాయకత్వానికి ఏయే సలహాలను రక్షణ వ్యవహారాలపై పరిజ్ఞానం లేని వ్యక్తులు ఇస్తారన్నది పరిశీలించవలసిన విషయం. ఈ పదవిని రాజకీయ పునరావాసంగా మార్చారు అటల్‌జీగారు. ఈ అనవాయితీని కాంగ్రెస్ వారు కొనసాగిస్తున్నారు. భేష్! ఇప్పుడు




జాతీయ భద్రతా సలహాదారుడు జె.ఎన్. దీక్షిత్. వీరు విదేశాంగశాఖ మాజీ కార్యదర్శి. కాంగ్రెస్ యొక్క రాజకీయ తీర్థం పుచ్చుకున్నాక, ఆ పార్టీయొక్క విదేశాంగ సెల్ ఇన్‌ఛార్జిగా కాలం గడుపుతూ ఉండగా, కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వం పదవిలోనికి రాగా వీరిని ఈ పదవి వరించింది.

ఈయన పని తీరుపై ఎన్నో విమర్శలు ఉన్నాయి. ఉదాహరణకి శ్రీలంకలో మనదేశ హైకమీషనర్‌గా ఉన్నప్పుడు రాజీవ్‌గాంధీగారి ఐ.పి.కె.ఎఫ్. పర్వం జరిగింది. అ కాలంలో దీక్షిత్‌గారి ప్రవర్తన లంకేయులకు జుగుప్స కలిగించిందని వార్తలు ప్రచురించబడ్డాయి. వారికి హేళనగా కొన్ని బిరుదులు కూడా ఆపాదించారు. ఈ లక్షణాలు గల వ్యక్తి ఏ విధంగా దేశభద్రతా విషయాలను సంరక్షించి, దోహదం చేస్తాడనేది చరిత్రే నిర్ణయించాలి.

రాజర్స్ – కిస్సింగర్ వ్యవహారం రచ్చకెక్కిన తర్వాత అమెరికాలోని విదేశాంగ నిపుణులెందరో కిస్సింగర్ పదవి (జాతీయ భద్రతా సలహాదారుడు) ని రద్దు చేయమన్నారు. వారిలో ప్రముఖులు జార్జి ఎఫ్. కెన్నాన్. అసలు జాతీయ భద్రతా లక్ష్యాలే లేని మనదేశానికి ఈ పదవి అనేది పులిని చూసి నక్క వాత పెట్టుకోవటమే.

ఎంత త్వరగా ఈ పదవిని, వ్యవస్థను బుట్టదాఖలే చేస్తే అంత మంచిది. అంత ఖర్చు కూడా లేకుండా పోతుంది.

**– ఎన్.ఎమ్. గౌరీపతిరావు**

***రచయితల వ్యాసాలలోని అభిప్రాయాలతో, సంపాదకవర్గానికి సంబంధం లేదని గమనించాలి.***

***'వేదిక' శీర్షికకు వివిధ అంశాలపై రచయితలు తమ అభిప్రాయాలను తెలపవచ్చు. తమ వ్యాసాలలోని విషయాలకు తగిన ఆధారాలను జతపర్చడం మరవరాదు.***

**– ఎడిటర్**

# కల్కి

**61వ పేజీ తరువాయి**

మరో టీసీ. పుల్లి చేతులను వెనక్కు విరిచి కట్టి ఉన్నాడు. జాకెట్టు చించి, ఆ పిల్ల నోట్లో కుక్కి ఉన్నాడు, అరవకుండా. పావడా బొందు లాగుతున్నాడు.

పుల్లి మూలుగుతూ గింజుకుంటోంది.

ఆ దృశ్యం చూసిన కల్కి నమ్మలేకపోయింది. తట్టుకోలేకపోయింది. ఆవేశంతో పైకి లేచింది. వేదనతో, రోదనతో భర్తను వెనక్కు తోసేసింది. అయినా తప్పాసి మృగంలా మళ్ళీ పుల్లి మీదకు ఉరుకుతున్నాడు. పశువులాగ ఎగబడుతున్నాడు కన్న కూతురన్న ఇంగిత జ్ఞానం కూడా లేకుండా.

పుల్లి పావడా బొందు వూడి వచ్చేసింది. కర్కశంగా పావడాను కిందికి లాగుతున్నాడా జంతువు. వాడి ముక్కున ఆకలిగొన్న గ్రద్ధ పదునైన కాలివేళ్ళ గోళ్ళల్లో చిక్కి ఆ క్షణమో, మరో క్షణమో ఛిద్రం కాబోతూన్న కోడిపిల్లలా గిజగిజలాడుతోంది, గజగజ వణికిపోతోంది పుల్లి.

కల్కి ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. ఆమె అరుపులు, ఉరుముల్లో కలిసిపోయాయి. ఆమె కన్నీళ్ళు వర్షంలో కరిగిపొయ్యాయి. ఎవరూ వచ్చి అడ్డుపడలేదు. ఏ దేవుడూ వచ్చి ఆదుకోలేదు. ఇక ఆగలేకపోయింది.

గోడమూల నున్న గొడ్డలిని ఒక్క ఉదుటున అందుకుంది. ఉద్వేగంతో ఊగిపోయింది. శక్తినంతా కూడ తీసుకుని, భర్తను దూరంగా నెట్టేసింది బలంగా. అంతే! ముందుకురికి, భర్త తలను నిలువునా నరికింది. అలా ఎన్ని సార్లు నరికిందో ఆమెకే తెలీదు.

బాధను ఓర్చుకుని, ఓర్చుకుని అవమానాలను భరించి, భరించి ఆవేదనలతో అలసిపోయి, అలసిపోయి కల్కి భద్రకాళి అయింది. వర్షం కురుస్తూనే వుంది.

❋ ❋ ❋

కటకటాలలోపల యిప్పటి వరకూ నిగ్రహించుకునివున్న కల్కి కళ్ళల్లో యిప్పుడు కన్నీళ్ళు జలజలా రాలాయి.

తల్లి కళ్ళల్లో కన్నీళ్ళు చూసి, చలించిపోయి తనకు తల్లికి మధ్య అడ్డుగావున్న జైలు కమ్ములు కట్టిగా పట్టుకుని విలవిలలాడుతూ, వలవలా విలపించింది పుల్లి.

ఈ కన్నీళ్ళకు అంతం ఎప్పుడో! ❋

**ఈ రచయితకు బహుమతి సొమ్ము త్వరలోనే అందజేయబడుతుంది.**

**– ఎడిటర్**